

# నవభూమి

## హైదరాబాద్

2 జూన్,2025 సోమవారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in


# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించే దిశగా సర్కార్



- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమాలోచన
- ఉద్యోగుల సమస్యలు, డీఏలపై కీలక చర్చ
- రిటైర్మెంట్ వయసు ఏడాది పెంపుపై పరిశీలన
- మరింత పకడ్బందీగా రైతుభరోసా అమలు
- సంక్షేమం క్షేత్రస్థాయికి వెళ్లేలా విస్తృత ప్రచారం
- 5న క్యాబినెట్ భేటీ.. అన్నింటిపైనా నిర్ణయం

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లేవనెత్తిన పలు డిమాండ్లను పరిష్కరించే దిశగా రేవంత్ సర్కారు యోచిస్తోంది. వారి డిమాండ్లపై ఈ నెల 5న జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏలు, పదవీ విరమణ వయసు పెంపు, సాధారణ బదిలీల అంశాల్లో క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. ఆదివారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి.. మంత్రులతో సమావేశమై ఈ మేరకు చర్చించారు. దీంతోపాటు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై చర్చించారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికలోని అంశాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో భేటీ సందర్భంగా వారు ప్రస్తావించిన డిమాండ్లనూ భట్టివిక్రమార్క.. సీఎంకు, మంత్రులకు వివరించారు. దీనిపై ఈ నెల 5న జరిగే క్యాబినెట్ భేటీలో చర్చించాలని, సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగుల అన్ని డిమాండ్లపై ఒక రోడ్‌మ్యాపను సిద్ధం చేయాలని సర్కారు భావిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయంలో ప్రభుత్వం రెండు రకాల ఆలోచనలతో ఉన్నట్టు సమాచారం.

ఇప్పటికే సర్కారుపై ఆర్థికభారం ఉండడం, దీనికితోడు ఈ ఒక్క ఏడాదే 8వేల మందికి పైగా ఉద్యోగులు రిటైర్ కానుండడంతో.. మరింత భారం పడకుండా ఉద్యోగుల పదవీ విరమణ వయసును ఏడాదిపాటు పెంచితే మంచిదని కొందరు మంత్రులు సూచించినట్లు తెలిసింది. దీంతో పాటు ఉద్యోగుల సాధారణ బదిలీలు చేపట్టడం ప్రభుత్వం మొదటి ఆలోచనగా ఉంది. ఇక రెండోది.. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల డీఏల్లో ఎన్నింటిని ప్రకటించాలనే దానిపై మంత్రివర్గ సమావేశంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకోవాలనే అంశంపై చర్చించారు. కాగా, సమావేశంలో అన్ని అంశాలపై మాట్లాడుతున్న సమయంలో ప్రభుత్వ పనితీరు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పట్ల ఉన్న అభిప్రాయాలను కొందరు మంత్రులు ప్రస్తావించినట్లు తెలిసింది. రైతుభరోసా పథకం గ్రామాల్లో లక్షల మందికి అమలవుతోందని, అయితే దీనిని మరింత పకడ్బందీగా అమలు చేస్తే రైతుల్లో ప్రభుత్వం పట్ల మరింత సానుకూల స్పందన వస్తుందని వారు అభిప్రాయపడినట్లు సమాచారం. కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలనే అంశంపైనా సమావేశంలో చర్చించారు. గ్రామ గ్రామానికి ఈ పథకాలను తెలిపేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

**5న మంత్రివర్గ సమావేశం..**

5న మంత్రివర్గ సమావేశం నిర్వహించి కీలక అంశాలపై చర్చించాలని మంత్రుల భేటీలో నిర్ణయించారు. గత నెల జిల్లాల్లో పర్యటించిన మంత్రులు.. అధికారులతో నిర్వహించిన సమీక్షలకు సంబంధించి తయారుచేసిన నివేదికలపై ఈ సమావేశంలో చర్చించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు లబ్ధి చేకూరకుండా చూడాలంటూ ఫిర్యాదులూ వచ్చాయని మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పెద్దసంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక యాసంగిలో పండిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఇతర మంత్రులు అభినందించారు. రాబోయే వానాకాలం నేపథ్యంలో వ్యవసాయం, నీటిపారుదల ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలపైనా చర్చించారు. ప్రధానంగా హైదరాబాద్ నగర ట్రాఫిక్, వర్షాల సమయంలో ప్రబలే వ్యాధుల అంశాలనూ ప్రస్తావించారు. వీటన్నింటిపై రోడ్‌మ్యాప్ రూపొందించాలని నిర్ణయించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'తెలంగాణ రైజింగ్-2047'ను సాధించే దిశగా ముందుకెళ్లాలని, అందుకోసం దానిని ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

కాళేశ్వరం, దానిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అ?థారిటీ (ఎన్‌డీఎసఏ) ఇచ్చిన రిపోర్టుపై సీఎం, మంత్రుల సమావేశంలో చర్చించారు. ఈ నెల 5న జరగనున్న క్యాబినెట్ భేటీలో ఎన్‌డీఎసఏ నివేదికను ఆమోదించాలని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. నిర్మాణ సంస్థపై చర్యలకు సిఫారసు చేయాలనే అంశంపైనా చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్ పార్టీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించిన నేపథ్యంలో.. ఆ అంశంపైనా చర్చించారు. ఇక బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తరఫున నిరసన గళం బలంగా వినిపించాలని కూడా నిర్ణయించినట్టు తెలిసింది. ఏపీ, తెలంగాణ నీటి కేటాయింపుల విషయంలో రాజీ పడాల్సిన అవసరం లేదని, రాష్ట్ర రాజకీయాల్లో ఇది చాలా సున్నితమైన అంశమని అభిప్రాయపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు ఈ నెల 5న విచారణకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ తరువాత జరిగే పరిణామాలపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఇటీవల ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు తీసుకుంటున్న క్రమంలో ఆ అంశంపైనా చర్చించారు. అనంతరం బీఆర్‌ఎసలో పరిణామాలు, కవిత కొత్త కార్యాలయం ప్రారంభంపై మాట్లాడుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటేననే అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లిందని అభిప్రాయపడ్డట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని మరికొందరు మంత్రులు అన్నట్లు సమాచారం.

సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిసి ఆయనతో ముచ్చటించారు.

# నేటి నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం



- నేటి నుంచి.. స్లాట్ బుకింగ్‌తోనే రిజిస్ట్రేషన్లు
- అన్ని సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల్లో.. రోజుకు 48 స్లాట్లు
- అత్యవసర సందర్భాల్లో 5 వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి
- రిజిస్ట్రేషన్ సేవల్లో వాట్సాప్ చాట్‌బాట్
- 82476 23578కు వాట్సాప్,ఏఐతో సందేహాల నివృత్తి
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతానికి ఆధార్
- అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి రానుంది. అలాగే, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజల కు వచ్చే సందేహాల నివృత్తికి కృత్రిమ మేధ(ఏఐ)తో పనిచేసే వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. 82476 23578 నెంబర్‌కు సందేహాలను వాట్సాప్ చేస్తే ఏఐ సమాధానం ఇస్తుంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా ఇప్పటివరకు రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామన్న మంత్రి.. సోమవారం నుంచి మిగిలిన 97 కార్యాలయాల్లో కూడా అమలు చేస్తున్నామని తెలిపారు స్లాట్ బుకింగ్ విధానం అమలులో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా చూడాలని స్పష్టం చేశారు. స్లాట్ బుకింగ్ విధానంపై 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. తొలి దశలో 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు, రెండో దశలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. స్లాట్ బుకింగ్ వల్ల సాధారణం కంటే మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని ఆయన తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు(మధ్యాహ్న భోజన విరామ సమయం మినహాయించి) రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు స్లాట్ బుక్ చేసుకోవచ్చునని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం.. అత్యవసర సందర్భాల్లో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ఇక, ఏఐ అనుసంధానంతో పని చేసే వాట్సాప్ చాట్‌బాట్‌ను అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ చేసుకునే వారు తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చునని వివరించారు. రిజిస్ట్రార్ కార్యాలయం లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీలు, సమయం, గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్‌పై వసూలు చేసే రుసుములు తదితర వివరాలపై ఏఐ చాట్‌బాట్ సమాచారం ఇస్తుందని తెలిపారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేం దుకు ఆధార్ ఈ-సంతకం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. తొలుత ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఇక, అక్రమాలకు చెక్ పెట్టేలా లేఅవుట్‌ల్లో డబుల్ రిజిస్ట్రేషన్‌లు జరగకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ పూర్తయిన, పూర్తి కాని ప్లాట్ల వివరాలు రిజిస్ట్రేషన్ కార్యాలయం, బిల్డర్, డెవలపర్ దగ్గర ఉండేలా త్వరలో రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను తీసుకువస్తామని తెలిపారు. ఈ మాడ్యూల్‌లో రిజిస్ట్రేషన్ పూర్తయిన ప్లాట్ల వివరాలు ఎర్ర రంగులో కనిపిస్తాయని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాగా, స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పనిభారం అధికంగా ఉన్న పఠాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సహా తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్, సిబ్బందిని నియమించామని ఆయన వివరించారు.



కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు

**నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి 1: శంకర్ రాజు**




**కంటోన్మెంట్ -నవభూమి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని హైదరాబాద్ నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి 1. శంకర్ రాజు తెలిపారు . ఆదివారం లోతుకుంటలో అంబేద్కర్ విగ్రహానికి 117 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో ప్రజా పరిపాలన, ఎగ్జిక్యూటివ్ నిర్వహణ, న్యాయవ్యవస్థ సమాన పరిపాలన హక్కులు కల్పించాలని ప్రతి అంశం రాజ్యాంగంతో ముడిపడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు . లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద విస్తరణలో భాగంగా ప్రమాదాలు జరగకుండా అంబేద్కర్ విగ్రహం చుట్టు ప్రహరీ గోడను కంటోన్మెంట్ అధికారుల చేత నిర్మిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా లోతుకుంటలో పనులు పూర్తయి వరకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధు, లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, అస శ్రవణ్ కుమార్, బిజెపి నాయకులు శేఖర్ లు పాల్గొన్నారు .

## దళిత విద్యార్థులను అవమాన పరిచిన గురుకుల కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**కంటోన్మెంట్ -నవభూమి:** దళిత విద్యార్థులు పాష్ సొసైటి నుండి రాలేదని వాళ్ళ బాత్ రూమ్ లు,రూమ్ లను పిల్లలే క్లినింగ్ చెసుకొవాలని అవమానపరిచి తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.ఆదివారంనాడు అయన దుబ్బాక లో మాట్లాడుతూ ఇటివల ప్రిన్సిపాల్ ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో అవమానపర్చడమే కాకుండా బానిసల కంటే హినంగా అవమానపర్చడం తగదన్నారు.తన క్లినింగ్ ఆదేశాలను ప్రశ్నించే తల్లిదండ్రులు, పిల్లలు పై చర్యలు తీసుకొవాలని హూకుం జారిచేయడం సిగ్గు చేటన్నారు. ముందుగా తన కార్యాలయంలో తన బాత్ రూమ్ లను క్లిన్ చెసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు.తన వాఖ్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికె గురుకుల బోధనలో, అహరం లో నాణ్యత కరువైనదన్నారు. దళిత విద్యార్థులను అవమాన పరిచిన కార్యదర్శి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు.విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళశాలలను మూసి వేయడాన్ని ఉపసంహరించు కొవాలన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాషి సంజీవ్, స్వామి,సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల హక్కుల కోసమే నిరంతరం పోరాడిన అంబేద్కర్

◆ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిహెచ్‌పిఎస్ కార్యదర్శి సహదేవ్











**అల్వాల్-నవభూమి:** పేద ప్రజల హక్కుల కోసమే పోరాడిన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డి హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి సహదేవ్ కొనియాడారు . అల్వాల్ మున్సిపల్ పరిధిలోని కౌకూర్ లో 71 వారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం రావడం కంటే ముందే డిప్రెసెడ్ క్లాసెస్ పేరు మీద జీవిస్తున్న అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు అంబేద్కర్ అని చెప్పారు. మహద్లో ని చౌదరీ చెరువులో నీరు తాగటం , కాలారం దేవాలయ ప్రవేశం ఇలాంటి ఉద్యమాలు చేసి డిప్రెసెడ్ క్లాసెస్ పక్షాన నిలిచిన మహానుభావుడు అంబేద్కర్ అని చెప్పారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే దేశంలోని పేద వర్గాలన్నీ కూడా కనీస హక్కులు పొందుతున్నారని ఇంకా హక్కుల పొందవలసినవారు పేద వర్గాలు చాలామంది ఉన్నారని సహదేవు చెప్పారు . అంబేద్కర్ సంఘాలు, ప్రజా సంఘాలన్నీ కూడా అంబేద్కర్ ఆశయ సాధనలు పేదల పక్షాన నిలిచి వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో .సిపిఐ అల్వాల్ మండల్ సెక్రెటరీ వెంకటేష్. అసిస్టెంట్ సెక్రటరీ ఏఐటియుసి బి నరేంద్ర చారి. సిపిఐ కౌకూరు అధ్యక్షులు టి కృష్ణ . దళితరత్న పోతరాజు శ్రీనివాస్. పేరుపల్లి రాజేష్. మహనీయులకు పూల మూలంకరణ చేయగా (జెబిఎస్) సలహాదారు డిఎం శ్యామ్ రావు. పేరుపల్లి సత్యనారాయణ. ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ. కోశాధికారి మేకల రమేష్. దారుపల్లి సర్వేస్. రావుల వీరన్. రావుల నరసింహ. పి.బి రాజు. వై రవి. రవి కామ్లే ( జెబీఎస్) అంబేద్కర్ మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. హీరేకర్ మంగ. డి నాగమణి .కే పద్మిని. బి కోమల. బి మాల. లతా మాన్. మొదలగు వారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన.కే సహదేవ్ ను జ్ఞానమాల కమిటీ వారు శాలువాతో సత్కరించడం జరిగింది తార్నాక చింతల్ బస్తిలో 205 వ వారం జ్ఞానమాల తార్నాక చింతల్ బస్తిలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశంలోని ప్రజల తలరాతను మార్చిన మహానుభావులు మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞాన పూలమాల వేయడం జరుగుతుంది 205వ వారం ఈ యొక్క కార్యక్రమంలో ఎం రాజయ్య జి నర్సింగరావు పి నర్సింగ్ రావు టి లక్ష్మణ్ ఎల్ భాస్కర్ వి మల్లేష్ మొదలగు వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది భారత రాజ్యాంగం వర్ధిల్లాలి..జ్ఞానమాల సమర్పించిన కైత ముత్యాలు మరియు కైత సతీష్ మల్కాజ్గిరి చింతల్ బస్తీలో 21 వ వారం జ్ఞానమాల ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా మల్కాజ్గిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతల్ బస్తీ, మల్కాజిగిరి.ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నీలం సతీష్,ఉపేందర్, జేఏసీ వెంకన్న, కుమారస్వామి, నర్సింగరావు,ఇస్మాయిల్, పటేల్ బాబురావు, జగమహేష్, గణేష్, రాజు, నరహరి, శ్రీనివాస్, రామరాజు, మహమ్మద్, మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.యాప్రాల్ లో 73 వ వారం జ్ఞానమాల అల్వాల్ సర్కిల్ పరిధిలోని యాప్రాల్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 73వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో రామ్ చందర్ , దయాకర్, సూర్య కుమార్ , శ్రీలత, నవనీత, బాలయ్య, ఆర్టీసీ వై నరసింహ , బుర్కా కృష్ణ , జి కృష్ణ ల తో పాటు ఏప్రిల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌కి కృతజ్ఞతల వెల్లువ

**ఎల్బీనగర్ -నవభూమి:** హయత్ నగర్ డివిజన్ లోని మహా గాయత్రి నగర్ లో దీర్ఘకాలికంగా ఉన్న సిసి రోడ్ల సమస్యను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిష్కరించడంతో, మహా గాయత్రి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నేడు కార్పొరేటర్ నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం తన యొక్క బాధ్యతని, రానున్న రోజుల్లో కూడా హయత్ నగర్ డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు దేవ్ సింగ్ ,ప్రధాన కార్యదర్శి లింగం ,ఉపాధ్యక్షులు చుక్కా రెడ్డి , ఉపాధ్యక్షులు భగవంత్ గౌడ్ , కోశాధికారి మధు కమిటీ పెద్దలు రమేష్ వేణుగోపాల్ రెడ్డి , మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్





**అల్వాల్-నవభూమి:** వెంకటేశ్వర కాలనీ సభ్యుల విజ్ఞప్తి మేరకు స్పందించి, రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టును అధిక ప్రాధాన్యతతో చేపట్టామని మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర అన్న చెప్పారు . ఆదివారం కాలనీలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు అవసరమైన అనుమతులు మరియు 21.5 లక్షల బడ్జెట్ అనుమతులను సకాలంలో పొందారు, త్వరితగతిన అమలు జరిగేలా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు యాది రెడ్డి, రవీంద్ర రెడ్డి, నరేందర్, జావిద్, కనకయ్య, మురళి మోహన్, మల్లేశం, చిన్న తదితరులు పాల్గొన్నారు. సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, సర్వేష్ యాదవ్, లడ్డు వెంకటేష్, రాజేందర్, దేవా, కొండల్ రెడ్డి వంటి పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. చాలా కాలంగా రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ కీలకమైన పౌర సమస్యను పరిష్కరించినందుకు హాజరైన వారందరూ తమ ప్రశంసలను వ్యక్తం చేశారు. ఈ పరిణామం ప్రజా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో మరియు మా సంఘాల అవసరాలకు ప్రతిస్పందించడంలో మా నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. రాజ్ జితేంద్ర చెప్పారు

# అహల్యాబాయి హెూల్కర్ జీవితచరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకం

## జయంతి ర్యాలీలో పాల్గొన్న ఈటెల రాజేందర్ వడ్డేపల్లి నాగేశ్వరరావులు

**కూకట్ పల్లి, -నవభూమి:** అహల్యాబాయి హెూల్కర్ జీవితచరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం భారతీయ సంస్కృతికి కాపరిలా నిలిచిన పుణ్యశ్లోక రాణి అహల్యాబాయి హెూల్కర్ జయంతి పురస్కరించుకుని బాలానగర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, జిల్లా బీజేపీ కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అహల్యాబాయి హెూల్కర్ మంచి పాలనకు, ధార్మికతకు, సమాజ సేవకు ప్రతీకగా నిలిచారు. దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని అన్నారు. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, కార్యకర్తలు, సామాజిక సేవకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.






# ఆపరేషన్ సిందూర్ విజయం చరిత్రలో మర్చిపోలేనిది

## ◆ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు





**కూకట్‌పల్లి, -నవభూమి:** ఆపరేషన్ సిందూర్ విజయం చరిత్రలో మర్చి పోలేనటువంటి దినమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువ మోర్చా ప్రబారి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ సాయినగర్ లో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లంగటి నరేందర్ రెడ్డి, స్వామి వివేకనంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుమార్ యాదవ్, శ్రీనాథ్ ల అధ్యక్షతన తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువ మోర్చా ప్రబారి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ పై ఎన్ని కుట్రలు చేసినా భారత్ ను ఎదుర్కొనే శక్తి పాకిస్తాన్ కు లేదన్నారు. ఉగ్రవాదుల స్థావరాలపైనే టార్గెట్ చేసి ఉగ్రవాదుల స్థావరాలను ఎయిర్ బేస్లను కూల్చి ఉగ్రవాదుల గుండెల్లో వణుకు పుట్టేలా మన సైనికులు పని చేశారన్నారు. పాకిస్తాన్ పౌరుల మీద కాకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాల మీదనే దాడులు చేసి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తామని సంకేతం అందించిన గొప్ప దేశం మనది గొప్ప నరేంద్ర మోడీ అని సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్ స్పెక్టర్ నర్సింహ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, డాక్టర్ కొరడాల నరేష్, నాయకులు రామరాజు, దుర్గ ప్రసాద్, ఎత్తరి రమేష్ వివిధ కాలనీల కమిటీ సభ్యులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే విప్ కె.పి.వివేకానంద





**కుత్బుల్లాపూర్ -నవభూమి:** ) ప్రజలకు మరింత దగ్గరగా ఉండే లక్ష్యంతో గౌ. ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద తన నివాసంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రజలతో ప్రతి నిత్యం అందుబాటులో వుంటారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలు, బస్తీల నుండి ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ఎమ్మెల్యే గాకి వివరించారు.ప్రజలు సూచించిన సమస్యల్లో ప్రధానంగా ఈ రోడ్డు మరమ్మతులు, డ్రైనేజ్ సమస్యలు, పింఛన్ దరఖాస్తులు, ఆరోగ్య బీమా సేవలు మొదలైనవి ఉన్నాయి. ఎమ్మెల్యే గారు వాటిని ఓర్పుతో విని సంబంధిత శాఖాధికారులకు వెంటనే సమాచారం ఇచ్చి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ లో డ్రైనేజీ, సీసీ రోడ్డు వసతులను కల్పించాలని కోరుతూ కాలనీవాసులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కోరారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో వారాల శేషు, మురళీ కృష్ణ, కృష్ణ, ధర్మ రాజు, గణేష్, రాంశివ తదితరులు ఉన్నారు.సూరారం డివిజన్ శ్రీ కృష్ణా నగర్ కాలనీవాసులు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే గారిని కలిసిన వారిలో శ్రీ కృష్ణా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి. శివా గుప్తా, ప్రధాన కార్యదర్శి జగదీప్ సింగ్, కోశాధికారి అభిలాష్, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, శంకర్ గౌడ్, రమణ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గా మాట్లాడుతూ ప్రజల సమస్యలు తనకు నేరుగా తెలియడం వల్ల వెంటనే స్పందించగలుగుతున్నానీ, తన ఇంటి తలుపులు ప్రజలకు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, సేవే నా లక్ష్యం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘం నాయకులు-సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గారికి చెప్పడానికి అవకాశం లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా లోకమాత రాణి అహిల్యాబాయి జయంతి వేడుకలు శోభయాత్ర

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో రాజమాత రాణి అహిల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా ఈరోజు ఆదివారం ఉదయం 11 గంటలకు బాలానగర్ జగ్జీవన్ రామ్ విగ్రహంకు పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం రాజుకాలని చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి శోభయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలోనే ఒక శక్తివంతమైన మహిమాన్వితమైన మహిళామణి రాజమాత రాణి అహిల్యాదేవి అని, ఆమె అకుంఠిత దీక్షా తత్పరత, కర్తవ్య నిష్ఠ, దూరదృష్టి సాటిలేనివని, తమ 33 ఏళ్ల హెూల్కర్ సామ్రాజ్య పరిపాలనలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని హిందుత్వం కోసం నిలబడ్డ ధీశాలి అని పేర్కొన్నారు. రాణి అహిల్యాదేవి శకం మహిళా సాధికారతకు నిలువెత్తు దర్పణంగా నిలుస్తుందని, భారతదేశంలో గొప్ప గొప్ప వారి ఘనమైన గుణాలను ఆమె పుణికి పుచ్చుకొందని తెలియజేశారు. మన భారతదేశంలో ఎందరో మహిళా మూర్తులు దేశం కోసం దర్మం కోసం యుద్ధాలు చేశారు,రాజ్యాలు ఏలింద్రు ఒక సమ్మక్క సారక్కలు , ఒక రాణి లక్ష్మిభాయి, రాణి రుద్రమదేవి,రాణి అహిల్యా దేవి, మొన్న ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న నారీమణులు నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాజపా దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి డి విగ్నేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,ఎంబరి ఆంజనేయులు,పి మాధవరెడ్డి, డి సీతారాం రెడ్డి, ఎస్ లత,శ్రీపాల్ రెడ్డి,బాలకృష్ణ,తదితర భాజపా నాయకులు,వివిధ డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు






నవభూమి



# బంధర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**కూకట్‌పల్లి, -నవభూమి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి పటేల్ కుంట పార్కు దగ్గర బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకృత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్ననీ,తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ, భార్గవి, శ్రావణి, బందురు హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నులపండువగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, -నవభూమి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల గ్రామ పరిధిలో ఆదివారం శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని ఊరేగింపుగా నిర్వహించగా, భక్తులు కోలాహలంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు పాల్గొని పవిత్ర ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్థుల సహకారంతో, స్థానిక యువత సమన్వయంతో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.



## జూన్ 3న

# జేఎన్‌టీయూహెచ్ 13వ కన్వొకేషన్

◆ ముఖ్యఅతిథులుగా గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ అధ్యక్షత,ఏఐసిటిఈ చైర్మన్ తి.జి.సీతారాంలు

**కూకట్‌పల్లి, -నవభూమి:** జె ఎన్ టి యు హెచ్ 13వ కన్వొకేషన్‌ను జూన్ 3 న విశ్వవిద్యాలయంలోని జేఎన్ ఆడిటోరియంలో నిర్వహించనుంది. ఈ మేరకు ఆదివారం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి లు పాల్గొని వివరాలను వెల్లడించారు. సందర్భంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఈనెల మూడున జరిగే కాన్వకేషన్ కు తెలంగాణ గవర్నర్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ హాజరుకానున్నారని, అదేవిధంగా ఆలిండియా టెక్నికల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ తి.జి. సీతారాం ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. విశ్వవిద్యాలయం 2023, 2024 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 92,118 డిగ్రీలను ప్రదానం చేయనుందన్నారు. ఇందులో 77,559 అండర్‌గ్రాడ్యుయేట్, 13,063 పోస్ట్‌గ్రాడ్యుయేట్, 950 డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, 305 పీహెచ్.డి., 10 ఎంఎస్. డిగ్రీలు, ఇతర కోర్సులకు సంబంధించిన 241 డిగ్రీలు, మౌఊ కోర్సులకు 230 డిగ్రీలు ఉన్నాయని, అలాగే మొత్తం 74 గోల్డ్ మెడల్స్ అందించనున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ నుండి %ూ%ం గ్రేడ్ లభించగా, 2024 ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఇంజినీరింగ్ విభాగంలో 88వ స్థానం దక్కిందన్నారు. 215 అనుబంధ కళాశాలల్లో 90కి ఎన్ఏఏసి మరియు 90కి ఎన్ బి ఏ అప్రూవల్స్ ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇండస్ట్రీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2025, 2026 విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి రానున్న ఆర్25 రెగ్యులేషన్ ప్రకారం అన్ని యూజీ, పీజీ కోర్సుల సిలబస్‌ను పునఃసమీక్షిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం పరిశోధనల్లోను ముందంజలో ఉందని, డి ఆర్ డి ఓ, డి ఎం ఆర్ ఎల్, ఐ ఐ సి టి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో కలిసి రూ.11.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. విదేశీయుల కోసం ప్రోగ్రామ్‌లు కూడా అమలులో ఉన్నట్టు చెప్పారు. ప్రస్తుతం 25 దేశాలకు చెందిన 229




విదేశీ విద్యార్థులు వివిధ కోర్సులు చదుతున్నారని స్పష్టం చేశారు. ఉద్యోగ అవకాశాల పరంగా విశ్వవిద్యాలయ పరిశ్రమ పరస్పర చర్య కేంద్రం ఆధ్వర్యంలో భారీగా శిక్షణ కార్యక్రమాలు, మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించగా, 20,000 ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయన్నారు. 2024,2025 విద్యా సంవత్సరానికి గాను 791 మంది విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఎంపికయ్యారన్నారు. వీరికి ఇచ్చిన సగటు వేతనం రూ.4.2 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.26 లక్షలు ఉందని తెలిపారు. ఎన్ ఎస్ స్ విభాగం సైతం అనేక పురస్కారాలు పొందిందని, హరిత హారం కార్యక్రమంలో భాగంగా సి ఐ ఐ అవార్డు, కేంద్ర ప్రభుత్వంచే జాతీయ స్థాయి ఎన్ ఎస్ స్ పురస్కారం లభించిందన్నారు. అల్యూమ్నీ విభాగం మీట్ ద ఎచీవర్ కార్యక్రమాలతోపాటు అమెరికా జేఎన్టీయూహెచ్ అల్యూమ్నీ అసోసియేషన్ సహకారంతో నీట్ అండ్ గ్రీట్ సమావేశాలు నిర్వహించాయని, అల్యూమ్నీ సభ్యులు రూ.184 లక్షలు విరాళంగా ఇచ్చారని తెలిపారు.

## సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన

# గొప్ప తత్వవేత్త మహాత్మా బసవేశ్వరుడు





**కుత్బుల్లాపూర్-నవభూమి:** సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ కట్ట దిగువన నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ....బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, ఆ సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్, ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేష్, సోమ శేఖర్ గౌడ్, ప్రభు లింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కుల భాందవులు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ వాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో ఆదర్శంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ -నవభూమి:** గాజుల రామారం డివిజన్ ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాలనీ అభివృద్ధి విషయంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఐకమత్యంగా ఉండి మిగతా కాలనీలకు ఆదర్శవంతంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎస్.గోపాల్, ప్రధాన కార్యదర్శి సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారులు దయాకర్ రెడ్డి, ఎస్.వి.ఎన్ చారి, ఉపాధ్యక్షులు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ శంకర్, సంయుక్త కార్యదర్శి శ్రీపాద్, కార్యనిర్వహక కార్యదర్శి అనంత రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి ఎన్.కె.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# షెటిల్ కోర్ట్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్-నవభూమి:** నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసుకున్న శెట్టిల్ కోర్ట్ ని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణీత్ ఫ్లోరాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని "ప్రణీత్ ఫ్లోరా" లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా పంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యంప్రమాదాలుజరుగుతున్నాయని తెలియజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కనిపిస్తామని అన్నారు. అదే విధంగా ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం చంద్ర మోహన్, ఏఈ సురేందర్ నాయక్, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, హనుమ సతీష్, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత మెడికల్ క్యాంప్‌కు స్పందన

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** గ్లోబల్ ఫౌండేషన్ కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా ఐ క్యాంప్ కు విశేష స్పంద లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ,కారుణ్య వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా కంటి పరీక్షల వైద్య శిబిరం నిజాంపేట బండారి లేఔట్ లోని రాజధాని స్కూల్ నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ వైద్యులచే అవసరమైన కంటి పరీక్షలు నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో సుమారుగా 200 మంది ప్రజలు పాల్గొని వైద్య కంటి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ గారు మాట్లాడుతూ సర్వేంద్రియా నయనం ప్రధానం అని ప్రతి ఒక్కరికి కళ్ళు చాలా ముఖ్యమైనవని సున్నితమైనవని ,ప్రతి ఒక్కరు తరచుగా తమ కళ్ళను వైద్యులచే పరీక్షించుకోవడం ద్వారా మన కంటికి వచ్చే సమస్యలను ఆదిలోనే పరిష్కరించుకోవచ్చని ఈ రోజులలో మొబైల్ వాడకం పెరగడం ద్వారా కంటి చూపు సమస్యలు పెరుగుతున్నాయని మొబైల్ వాడకం సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని సూచించారు అలాగే గతంలో మేము పనిచేసిన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి ఐ క్యాంప్ ఏర్పాటు చేశామని ప్రజలకు ఉపయోగ పడే ఈ విధమైన సేవాభావంతో ఏర్పాటుచేసిన ఐ క్యాంప్ నిర్వాహకులైన లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ను కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజును అభినందిస్తున్నామని ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే సేవా దృక్పథంతో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా చేయాలని సూచించారు ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ పిలవగానే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సూచనలు సలహాలు అందజేసిన బాచుపల్లి సీఐ ఉపేందర్ గారికి ఈ కార్యక్రమానికి సహకరించిన






ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వైద్య బృందానికి రాజధాని స్కూల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దాసి నాగరాజు,%ూ+ఖీ% కో ఫౌండర్ కోమల బిక్షపతి యాదవ్, %ూ+ఖీ డఖఔూ% సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

# చిన్న రాష్ట్రాలు దేశ అభివృద్ధికి దోహదం చేస్తాయి : అరుణ్ కుమార్

**మేడ్చల్ -నవభూమి:** బుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 216వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఏరోలా శ్రీనివాస్ జాతీయ వాలీబాల్ కోచ్ మాజి వార్డ్ సభ్యుడు, ఎదులాబాద్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ గా మట్లాడుతు ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందిస్తూ, అంబెద్కర్ గారు చేసిన ఉద్యమాలు మరియు భారత రాజ్యాంగ విషష్ఠతను ఇలా వివరించారు ప్రపంచ దేశాలలో ఎక్కడ లేని స్వేచ్ఛ, సమానత్వం, సావబ్రతత్వం కూడిన రాజ్యాంగాని భారతదేశ ప్రజలకి ఇచ్చిన ఘనత బాబాసాహెబ్ అంబెడ్కర్ కి మాత్రమే చెందుతుంది అని అన్నారు, బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం అయన చేసిన కృషిని గుర్తుచేస్తూ అంబెడ్కర్ నుంచి యువకుల స్ఫూర్తిని పొంది గ్రామా గ్రామాన అజ్ఞానం వీడి జ్ఞానం వైపు నడవాలని పిలుపునిచ్చారుతెలంగాణ రాష్ట్ర ఎర్పాటు అంబెద్కర్ గారి ముందు చూపుతోనే జరిగింది, చిన్న చిన్న రాష్ట్రాలతో భారత దేశం అభివృద్ధి చెంతుతుంది అని చేపిన అంబెద్కర్ దూరదృష్టి తో ఆర్టికల్ 3 రూపొందించారు, అసెంబ్లీ రాజ్యాంగ చర్చలో అందరు రాష్ట్రాల హక్కులు ఆయా రాష్ట్రాల శాసనసభకి కూడా ఇవ్వాలని తీర్మానించారు, కానీ అంబెడ్కర్ గారు రాష్ట్రాల హక్కులు ఆయా రాష్ట్రలో శాసన సభలకి ఇస్తే ఆ రాష్ట్రము లో ఉన్న మెజారిటీ వర్గంగా ఉన్న ప్రజల మాత్రమే దాని అంగీకరిస్తారు కానీ మైనారిటీ ప్రజలుగా ఉన్న ప్రజలా హక్కులు కాలరాస్తారు అని చెప్పారు. అప్పుడు అంబెద్కర్ గారి వాదన తో అందరు ఏకీభవించి, అసెంబ్లీ రాజ్యాంగ చర్చలో చిన్న రాష్ట్రాల ఎర్పాటు హక్కులు పార్లమెంట్ కి అధికారాలు ఇస్తూ ఆర్టికల్ 3 రూపొందించారు. ఆ రోజు అంబెద్కర్ గారు చేసిన ముందు చూపుతోనే ఈ రోజు తెలంగాణ కళ సాకారమైంది అని యమ్.అరుణ్ కుమార్(మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా-సమన్వయకర్త) అఈరోజు సూక్తి లలిత్ చెప్పారు, నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు, జనం కోసం జీవిస్తే జనం లో నిల్చిపోతావు అని అంబెద్కర్ గారి మాటలు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్ అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కట్కూరి నర్సింగరావు అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), రాందాస్అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఈ డబ్ల్యూ ఎస్ కాలనీ), కె సత్యం, బి నాగరాజ్, గంగారాం ఆంజనేయులు, టి శ్రీరామ్, బాలనగరం గణేష్ గౌడ్, కృష్ణం రాజు, సి నిఖిల్, ఈ విష్ణు, అఖిల్, వివేక్, యాకేష్, లలిత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఇండ్లు కోల్పోయిన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### ఎమ్మెల్యేను కోరిన మీసాల తండా వాసులు





**ఇబ్రహీంపట్నం, జూన్ 1 (నవభూమి ప్రతినిధి):** గతంలో కురిసిన వర్షాలకు ఇండ్లు కోల్పోయిన గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మీసాల తండా వసూలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఆదివారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను యాచారం మండలం కేస్లీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మీసాల తండా శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ యూత్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గతంలో కురిసిన వర్షాలకు నిరుపేదల ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. ఇటీవల మండలానికి కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లలో ఒక్కటి కూడా తమ తండా గిరిజనులకు కేటాయించలేదని అన్నారు. కావున ఎమ్మెల్యే చొరవ తీసుకుని నిరుపేద గిరిజనులకు ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసాల తండా ప్రసన్నాంజనేయ యూత్ అధ్యక్షులు నేనావత్ యాదగిరి, ఉపాధ్యక్షులు నేనావత్ రాజేందర్, కోశాధికారి నేనావత్ నరేందర్, సలహాదారులు నేనావత్ రాందాస్ సభ్యులు డాక్టర్ నేనావత్ జ్యోతి జైపాల్ నాయక్, రాములు, బావోజీ, నేనావత్ రాజ్ కుమార్, రాంజీ, నేనావత్ గోపాల్, సీతారాం, ఈశ్వర్, విజయ్, జగదీష్, రమేష్, మోతీలాల్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు

**కూకట్‌పల్లి మే1, (నవభూమి ప్రతినిధి)** : నల్లగండ్లలోని శ్రీ బ్రహ్మారాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### అధికారుల తీరుతో

# అర్హులకు అన్యాయం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలి
- ప్రభుత్వ కార్యక్రమాలలో అధికార పార్టీ నాయకుల పెత్తనం
- అధికారపార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్న మండలఅధికారులు
- మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

**ములకలపల్లి జూన్ 1 -నవభూమి:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు అందజేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి,తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ నాయకురాలు కల్లూరి పద్మ అధ్యక్షత న అరుగ్యారెంటిల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు ఇంత వరకు సక్రమంగా దానిని అమలు చేయలేదని,ప్రతి మహిళకు రెండు వేల ఐదువందల రూపాయలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాల కావస్తున్నా ఇంత వరకు దాని ఊసే లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, కొంత మంది చిన్నా చితకా నాయకులు చేతివాటం కూడా చూపిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడు లేని విదంగా అధికారిక కార్యక్రమాలలో పార్టీ నాయకులు హడావుడి ఎక్కువగా కనిపిస్తుందని, న్యాయ బద్ధంగా అధికారులు, గ్రామ స్థాయిలలో ఉన్నాటువంటి కమిటీలు అర్హులను ఎంపిక చేయడం మానేసి అధికారులు కూడా అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరింస్తూ, ప్రభుత్వ కార్యాలయాలను సైతం అధికార పార్టీ కార్యాలయాలుగా మార్చారు అన్నారు. అధికారిక



కార్యక్రమాల్లో అర్హత లేకపోయినా అధికార పార్టీ నాయకులను స్టేజిల పైన కూర్చోబెట్టి కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మండలంలో అధికారులు వ్యవరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఫోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులను ప్రోత్సహిస్తే ప్రజా ప్రభుత్వం అని చెప్పే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పోడు భూములను దున్నకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పథకాలలో అధికార పార్టీ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేని యడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం స్థానిక తహశీల్దార్ గన్యా నాయక్ కు సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా




కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, కల్లూరి కిషోర్, మండల నాయకులు నూపా సరోజని, నకిరకంటి నాగేశ్వరరావు, బండారు నాగేంద్రబాబు, పద్దం లక్ష్మణరావు, ఓరుగంటి శ్రీను, శాస్త్రబోయిన వెంకటేశ్వరరావు మరియు కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతాంగానికి అండ

**ఖమ్మం-నవభూమి:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో డిప్యూటీ సీఎంతోపాటు ఇన్చార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడిందని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతాంగానికి వారం రోజుల్లలో వారి ఎకౌంట్లలో డబ్బులు వేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని భట్టి విక్రమార్క అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళు ..దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతరం ఇళ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలతో ఆడుకున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగు లక్షల 50 వేల ఇళు మంజూరు చేసి పేదలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. చిన్న పొరపాటు కూడా జరగడానికి వీల్లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: లంకా దినకర్ ఇదో మహోత్తర కార్యక్రమం..ఇదోక మహోత్తర కార్యక్రమం అని, ఇంత గొప్ప కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పేదలందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. రాష్ట్రంలో రైతన్నకు విత్తనాలు అందజేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, నకిలీ విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి, ప్రజలకు హామీ ఇచ్చామని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిని రద్దు చేస్తామని స్పష్టంగా చెప్పామన్నారు. చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ధరణిని రద్దుచేసి ఆనాదిగా వస్తున్న దుర్మార్గపు చట్టాలను తొలగించి సరికొత్త భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చామన్నారు. జూన్ 2న ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున సంబరాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.ఇది ప్రజా ప్రభుత్వం.. మంత్రి పొంగులేటి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఇన్చార్జి మంత్రులతో కలిసిసమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం